క్లుప్తంగా

అలరించిన భక్తి గీతాలు



విజయవాడకల్చరల్: కార్తిక మాసం సందర్భంగా రమణ కోకిల ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళావేదికపై బుధవారం నిర్వహించిన భక్తి గీతాల కార్యక్రమం అలరించింది. గాయకుడు రమణ ఆధ్వర్యంలో గాయనీ గాయకులు ఉమాబలరాం, కొమ్మినేని రత్నకుమారి, రూపాశ్రీ సయ్యద్ ఆలీ, మారేపల్లి జోషి, రేష్మ శివభక్తి గీతాలతో పాటు తెలుగు, హిందీ చిత్రగీతాలను మధురంగా ఆలపించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొప్పరపు బలరామకృష్ణ మాట్లాడుతూ.. నూతన గాయనీ గాయకులను ప్రోత్సహించాలని వారికి వేదిక కల్పించాల్సిన అవసముందన్నారు. గాయకులకు సీనియర్ గాయకుల పాటలను అధ్యయనం చేయాలని సూచించారు. నిర్వాహకుడు రమణ మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే కార్యక్రమంలో నూతన గాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

వాలీబాల్ పోటీల్లో పీబీ సిద్ధార్థ జట్ల సత్తా



విజయవాడస్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో పీబీ సిద్ధార్థ స్త్రీ, పురుషుల జట్లు సత్తా చాటాయి. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో పురుషుల జట్టు చాంపియన్‌గా నిలవగా, మహిళల జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది. మహిళల జట్టులోని టి.లక్ష్మీసాయిదుర్గ యూనివర్సిటీ జట్టులో చోటు దక్కించుకుంది. కళాశాలలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇరు జట్ల క్రీడాకారులను ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, వ్యాయామ విద్య విభాగాధిపతి ఎ.చినబాబు అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

ముగ్గురి నగర బహిష్కరణ పొడిగింపు

విజయవాడస్పోర్ట్స్: మాచవరం, కృష్ణలంక ప్రాంతాలకు చెందిన మాదిరి అరుణ్‌కుమార్ అలియాస్ పెద్దరాజు, మాదిరి వరుణ్‌కుమార్ అలియాస్ చిన్నరాజు, షేక్ కరీముల్లాల నగర బహిష్కరణను మరో ఆరు నెలలు పొడిగిస్తూ పోలీస్ కమిషనర్ టి.కె.రాణా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు నిందితులు గతంలో పలు నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లారు. జైలు జీవితం అనుభవించిన తరువాత కూడా వీరి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో నగరం నుంచి బహిష్కరించారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజాజీవనానికి భంగం కలిగిస్తూ పలు అల్లర్లకు పాల్పడుతున్న నేపథ్యంలో వీరి బహిష్కరణను పొడిగించామని సీపీ రాణా పేర్కొన్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సిప్ అబాకస్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 20వ జాతీయ సిప్ అబాకస్ అండ్ మెంటల్ అర్థమెటిక్ కాంటెస్ట్‌లో సింగ్‌నగర్ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థిని కాలేపు సౌజన్య ప్రతిభ కనబర్చింది. 4,700 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో సౌజన్య జాతీయ చాంపియన్‌గా ట్రోఫీ సాధించింది. విజేతను మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్, బ్రాంచ్ హెడ్ శ్రీదేవిలు అభినందించారు. సౌజన్య ఇలానే మరిన్ని పతకాలను సాధించి నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ఎస్‌ఆర్‌ఆర్‌లో అంతర్జాతీయ వెబినార్

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యాన వెబినార్ జరిగింది. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన కెఐ టీ జర్మనీకి చెందిన డి.రామ్మోహన్‌రావు ది క్రానికల్ ఆఫ్ నోబెల్ అవార్డ్స్ అనే అంశంపై చర్చించారు. ఈస్ట్ ఆఫ్రికా యూనివర్సిటీ ఆఫ్ డోడోమ ప్రొఫెసర్ సురేంద్రబాబు కంప్యూటేషనల్ క్వాంటం కెమిస్ట్రీ అనే అంశంపై చర్చించారు. ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి నోబుల్ లారెన్స్ పరిశోధనా దృక్పథం, వ్యాక్సిన్ ప్రిపరేషన్, డ్రగ్ డిజైనింగ్‌లో కంప్యూటేషనల్ క్వాంటం కెమిస్ట్రీ ప్రాధాన్యతను వివరించారు. వెబినార్‌లో 400 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



59వ డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు, వేదికపై కార్పొరేటర్ షాహీనాసుల్తానా, నాయకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 29వ డివిజన్ సాయిబాబా కాలనీలోని 207 వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయం వద్ద ఎంత మంది లబ్ధిదారులకు ఏఏ పథకాల ద్వారా ఎంత మొత్తం ప్రయోజనం చేకూరిందో వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు.

సీఎంకు బాసటగా నిలవాలి..

అనంతరం సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధి అని అన్నారు. గతంలో పోలిస్తే నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. టీడీపీ హయాంలో నియోజకవర్గంలో కేవలం 17 వేలు మాత్రమే ఉన్న పింఛన్లను.. ఈ ప్రభుత్వంలో 26,595 మందికి పెంచామన్నారు. ఏ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసినా వివక్షకు తావులేకుండా, లంచాలకు ఆస్కారం లేకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంతృప్తస్థాయిలో పారదర్శకంగా అందిస్తున్నట్లు వివరించారు. 206 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో 8 కోట్ల 44 లక్షల 41 వేల 761 రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. అటువంటి ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి కృష్ణవేణి, కంభం కొండలరావు, శనగశెట్టి హరిబాబు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ లక్ష్మీపతి, నాయకులు

జగనన్న ప్రతి అడుగు... పేదల కోసమే

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేస్తున్న ప్రతి అడుగు రాష్ట్రంలోని నిరుపేద ప్రజల జీవితాలను మరింత మెరుగు పరిచి వారికి బంగారు భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 59వ డివిజన్ 244వ వార్డు సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సింగ్‌నగర్‌లోని గుజ్జుల సరళాదేవీ కల్యాణ మండపం వద్ద బుధవారం జరిగింది. స్థానిక కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానాతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సచివాలయ వార్డు పరిధిలో చేపట్టిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

2024 ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తాం..

అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచ తప్పకుండా అమలుచేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకపోయి ఉంటే నిరుపేద విద్యార్థులకు, తల్లులకు, వృద్ధులకు, దివ్యాంగులకు అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, వైఎస్సార్ పెన్షన్ కానుక వంటి పథకాలు వచ్చేవా అని గుర్తుచేశారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న జగనన్నపై ప్రతి పక్షాలు, ఎల్లో మీడియా విషప్రచారం చేస్తున్నాయని, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా రానున్న 2024 ఎన్నికల్లో విజయఢంకా మోగించేది వైఎస్సార్ సీపీనే అని ధీమా వ్యక్తంచేశారు. మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రమాణస్వీకారం తథ్యమని, ఇదే ప్రాంతంలో మీ అందరి సమక్షంలో విజయోత్సవ సభను నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎండీ హఫీజుల్లా, సందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, షేక్ అమిత్, షేక్ చింతా శ్రీను, కొండా జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం వంటిదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ మాధురి అన్నారు. స్థానిక మాచవరం ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యాన డాక్టర్ డీఎస్‌వీఎస్ బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఓటరు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియను విద్యార్థులకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావటంతో పాటు ఇతరులు కూడా ఓటరుగా నమోదు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సుకుమార్ డాక్టర్ ఎం.పద్మనాభం, డాక్టర్ కె.రమేష్, శ్రీ చరిత, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న తహసీల్దార్ మాధురి

2 నుంచి స్పెషల్ క్యాంపెయిన్

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రత్యేక సంక్షిప్త ఓటరు సవరణలో భాగంగా వచ్చే నెల 2, 3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాంపెయిన్‌లో భాగంగా బీఎల్వోలు ఆ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి నమోదవుతున్న అభ్యంతరాలు, క్లయిమ్స్ పరిష్కరిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుంచి అభ్యంతరాలు, క్లయిమ్స్, కొత్త ఓటర్లకు సంబంధించిన ఫారాలు స్వీకరిస్తున్నామన్నారు. పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరభద్రశాస్త్రి సాహిత్య సేవలు వెలకట్టలేనివి

విజయవాడకల్చరల్: సాహితీవేత్త కాలనాథభట్ల వీరభద్రశాస్త్రి సాహిత్యసేవలు వెలకట్టలేనివని కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక సంఘ సభ్యుడు కాలనాథ వీరభద్రశాస్త్రి అమెరికా సాహితీ ప్రయాణం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వీరభద్రశాస్త్రి కార్యాలయంలో రచయితల సంఘం ప్రతినిధులు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ.. కృష్ణాజిల్లా రచయితల సంఘం ద్వారా ఆయన వందలాది కార్యక్రమాలు విజయవంతం నిర్వహించారని ఎందరో యువ కవులకు ఆదర్శంగా నిలిచారన్నారు. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు మాట్లాడుతూ.. ఆయన పర్యవేక్షణలో రచయితల సంఘం విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సంఘ సభ్యురాలు కొరడ్డ సుశీల పాల్గొన్నారు. నిర్వాహకులు వీరభద్ర శాస్త్రిని ఆత్మీయంగా సత్కరించారు.



వీరభద్రశాస్త్రిని సత్కరిస్తున్న కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రతినిధులు

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

మధురానగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు దుర్గాపురం ఎస్‌టీవీఆర్ నగరపాలకసంస్థ పాఠశాల విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికయ్యారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యాన అండర్ – 17, 19 ఇయర్స్ బాల బాలికల షూటింగ్ బాల్ జిల్లా స్థాయి సెలక్షన్స్ జరిగాయి. ఈ సెలక్షన్స్‌కు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎస్‌టీవీఆర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ – 17 బాలుర జట్టుకు బి.హేమేంద్ర, కె.చరణ్ అండర్ – 17 బాలికల జట్టుకు జి.రమ్య, డి.అక్షయ, టి.నాగ తనుష్క, అండర్ – 19 బాలుర జట్టుకు కె.మోహన్‌రావు, ఎం.సంజీవ్ కుమార్, అండర్ – 19 బాలికల జట్టుకు ఆర్.మానస, బి.ప్రియాంక ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల అనంతపురం జిల్లాలో జరగబోయే అండర్ – 19 రాష్ట్ర స్థాయి పోటీలు, తిరుపతి జిల్లాలో జరగబోయే అండర్ – 17 రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ జలసూత్రం వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సూర్యప్రభ, ఉపాధ్యాయులు టిఎస్ఎన్ ప్రసాద్, కె.సాంబశివరావు తదితరులు అభినందించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల సిబ్బంది

విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలని దాత రౌతు శ్రీనివాస్ సూచించారు. స్థానిక దుర్గాపురం ఎస్‌టీవీఆర్ నగరపాలకసంస్థ పాఠశాలలో బుధవారం పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన విద్యార్థులకు వర్క్‌బుక్స్, జామెంట్రీ బాక్సులు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తోటి వారికి సాయం చేయటం అలవాటు చేసుకోవాలన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమం సమన్వయకర్త పెదపూడి సుభాకర్, పూర్వ విద్యార్థి అనిల్ మాట్లాడారు. తమ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూర్యప్రభ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరెడ్డి, ఎల్ విజయలక్ష్మి, కె.రాణి, టి.మాధవి తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ విద్యార్థులతో పీబీ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి 'ఆర్టీఐ' దోహదం

మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): అవినీతిరహిత సమాజ నిర్మాణానికి సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దోహదపడుతుందని సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. 'జనం' మాస పత్రిక ముద్రించిన సమాచార హక్కు చట్టం ప్రత్యేక సంచికను మొగల్రాజపురంలోని మీడియా అకాడమీ కార్యాలయంలో కొమ్మినేని శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. కొమ్మినేని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంగా అమలు చేస్తోందన్నారు. సిఫార్సులతో నిమిత్తం లేకుండా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని చెప్పారు. అందుకు ఆర్టీఐ చట్టం సహాయకారిగా నిలుస్తోందన్నారు. ఆర్టీఐ చట్టం సహాయంతో ప్రశ్నించేతత్వాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. ఆర్టీఐ చట్టం అమల్లోకి వచ్చాక ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుకునే హక్కు ప్రతి పౌరుడికి దక్కిందన్నారు. ఆర్టీఐ చట్టం దరఖాస్తులు, అప్పీళ్లు చేసే విధానం, కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లు, న్యాయస్థానాల తీర్పులు, దరఖాస్తుదారుల విజయాలు మొదలైన విషయాలను ఈ ప్రత్యేక సంచికలో పొందుపరచడం అభినందనీయమన్నారు. మీడియా అకాడమీ సెక్రటరీ ఎం.బాలగంగాధర్ తిలక్, జనం మాసపత్రిక అసోసియేట్ ఎడిటర్ వెంకటరమణ, ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త షేక్ నజీర్ పాల్గొన్నారు.



సమాచార చట్టంపై ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు

కుంగ్‌ఫూ, కరాటే విజేతలకు అభినందన

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఈ నెల 26న గుంటూరులో నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో సింగ్‌నగర్ సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కి అస్సాం, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్రాల నుంచి సుమారు 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న సెయింట్ ఆన్స్ స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు కుంగ్‌ఫూ, కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సాధించడంతో పాటుగా వచ్చే ఏడాది హైదరాబాద్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ పోటీలకు అర్హత సాధించారు. పతకాలు సాధించిన విజేతలను స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆషా జార్జ్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్కూల్ కరాటే మాస్టర్ గల్లా రూపస్ పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలతో ప్రిన్సిపాల్ సిస్టర్ ఆషాజార్జ్

సీఎం వైఎస్ జగన్ పాలనపై సర్వత్రా హర్షం

'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే విష్ణు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి సర్వత్రా ప్రశంసలు అందుతుండడంతో పాటు ఇతర రాష్ట్రాలకు అవి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ 240వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఆయన నందమూరినగర్‌లోని 4, 5, 6, 7వ లైన్లలో పర్యటించి.. 167 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీలో మాదిరిగా తమది ముఖం చాటేసి, వాయిదాలు వేసే ప్రభుత్వం కాదని.. తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులు తీసుకోవాలని సూచించారు.

యనమలది వెన్నుపోటు చరిత్ర..

వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. అది చూసి ఓర్వలేక అచ్చెన్నాయుడు, యనమల వంటి వారు ప్రభుత్వంపై కుల ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చివరకు ప్రధాని పర్యటనను సైతం రాజకీయం చేయాలని చూడటం సరికాదన్నారు. యనమల రామకృష్ణుడు ఒక ఫెయిల్యూర్ పొలిటిషిన్ అని.. స్పీకర్ గా ఉండి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చరిత్ర యనమలదని విమర్శించారు. రాష్ట్రంలో నారా లోకేష్, యనమల చేస్తున్న రౌడీ రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, మరో వైపు టీడీపీ, జనసేన పొత్తు తెలంగాణలో అట్టర్ ఫ్లాప్ అయిందని ఆయన విమర్శించారు. ఏపీలోనూ సేమ్ సీన్ రిపీట్ కాబోతోందని.. రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు మరోసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, తోపుల వరలక్ష్మి, శోభన్, నేరెళ్ల శివప్రసాద్, మహేశ్వరి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

వైఎస్సార్ సీపీలోనే కాపులకు ప్రాధాన్యం

డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీలోనే కాపు కులంతో పాటు అన్ని కులాలకు ప్రాధాన్యం లభిస్తోందని డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. నగరంలో మూడు నియోజకవర్గాల్లో కాపులకు అత్యధికంగా కార్పొరేటర్ సీట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించిందన్నారు. భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయం నందు బుధవారం కార్పొరేటర్లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. పచ్చ పత్రికలు పార్టీ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. కాపు కులానికి మేలు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీయేనన్నారు. వైఎస్సార్ సీపీపై విమర్శలు చేస్తున్న టీడీపీ నేతలు ఆ పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడు కాపు జాతికి ఏం చేసిందో చెప్పాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మంత్రి వర్గంలో చోటు దక్కని బోండా ఉమా టీడీపీ కాపుల గొంతు కోసిందని మాట్లాడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అన్ని రంగాల్లో కాపులకు పెద్ద పీట వేస్తున్న వైఎస్సార్ సీపీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.



సమావేశంలో మాట్లాడుతున్న డెప్యూటీ మేయర్ దుర్గ, కార్పొరేటర్లు

సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే విమర్శలు

సీనియర్ కార్పొరేటర్ యలకల చలపతిరావు మాట్లాడుతూ.. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే కాపులకు మంచి జరిగిందన్నారు. వంగవీటి మోహన రంగాను హత్య చేసిన తెలుగుదేశం పార్టీలో ఉండి కాపులమంటూ మాట్లాడే నేతలు దొంగ కాపులని విమర్శించారు. కార్పొరేటర్‌గా పనిచేసిన బాలస్వామి టీడీపీ హయంలో ఒక వీధికి కానీ, ఒక సెంటర్‌కు కానీ కాపు నేతల పేర్లు పెట్టగలిగారా అని నిలదీశారు. ఈ ప్రభుత్వంలో విద్యాధరపురంలోని సితార సెంటర్‌కు వంగవీటి మోహన రంగ జంక్షన్‌గా నామకరణం చేశామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్ని సామాజికవర్గాలకు సమ ప్రాధాన్యం కల్పించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసేందుకు కాపులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాపు హాకర్స్ రక్తాన్ని జలగల్లా పీల్చిన వ్యక్తులు నెలిబండ్ల బాలస్వామి, బోండా ఉమా అని విమర్శించారు. బోండా ఉమా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన పిల్లలు ఎన్ని అఘాయిత్యాలు చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 36వ డివిజన్ కార్పొరేటర్ బాలి గోవింద్ మాట్లాడుతూ రైతుబజార్ల వద్ద చిల్లర దండుకునే నెలిబండ్ల బాల వైఎస్సార్ సీపీపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు మాట్లాడుతూ జగనన్న హయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి ముద్రగడ పద్మనాభంను ఇబ్బందులు పెట్టినపుడు టీడీపీ కాపులు ఏం చేస్తున్నారని నిలదీశారు. సమావేశంలో కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, మైలవరపు మాధురి లావణ్య, అత్తలూరి పెద్ద బాబు, నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గారావు, పదిలం రాజశేఖర్, వెన్నం రజిని కుమార్, విశ్వనాథ రవి, యశోధర్, బొమ్ము మధు, వాస బాబు, జవ్వాజి వెంకట్రావు, ముత్తా వాసు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): నిరుద్యోగ యువతులకు బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఏ.పూర్ణిమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 45 ఏళ్ల లోపు మహిళలు ఈ కోర్సులో శిక్షణ పొందడానికి అర్హులన్నారు. పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్‌తో డిసెంబర్ 1 తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 98499 53533 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

3న కాపు కార్తిక వన సమారాధన

మధురానగర్(విజయవాడసెంట్రల్): డిసెంబర్ 3వ తేదీ ఆదివారం నున్న లక్ష్మారెడ్డి తోటలో 28, 3వ డివిజన్ల కాపు కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, ఏపుగంటి సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీనగర్ మొదటి లైన్‌లోని వంగవీటి మోహనరంగా విగ్రహం నుంచి, పసుపుతోట వాటర్ ట్యాంక్ నుంచి బస్సులు ఏర్పాటు చేశామన్నారు. వన సమారాధనలో కాపు సోదరీసోదరులు పాల్గొనాలని వారు కోరారు.